:: " **సుందరకాండ పఠనం** " - కార్యక్రమ ప్రారంభంలో ... :: (11.07.2021)

రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు - గానం : శ్రీమతి వాణీ జయరామ్

**01.** పల్లవి : ఎక్కడ నీ ఉద్యోగ మెటు విచ్చేసేవయ్యా ।
ఇక్కువ నీమహిమకును ఎవ్వ రెదురయ్యా ॥ ॥ ఎక్కడ ॥

**02.** చరణం : పల్లించి గరుడనిపై నీ వుబ్బున నెక్క ।
అల్లనాడె పారిజాత మడవికి ఎక్కె ।
పల్లదపు రుద్రుడును బాణునివాకిలి దొక్కె ।
అల్లరి రాక్షసమూక సురసుర సుక్కె ॥ ॥ ఎక్కడ ॥

**03.** చరణం : గరుడనిపై నీవు కడు బేరెములువార ।
ధరజలధరుల అమృతములు తేరె ।
నిరతి కంసాదుల నెత్తురు టేరులు పారె ।
పరులు నీకెదిరిన పగయెల్ల దీరె ॥ ॥ ఎక్కడ ॥

**04.** చరణం : బంగారు గరుడనిపై నీవు వీధులేగ ।
చెంగట శ్రీ వేంకటేశ సిరులుమూగె ।
సంగతి అలమేల్మంగ సంతసాన విఱ్ఱవీగె ।
పొంగారు దేవదుందుభులు పై పై వాగె ॥ ॥ ఎక్కడ ॥

- - -